అందరూ ఆలోచించండి!

విన్నకోట సుశీలాదేవి

రాత్రి పది గంటల వేళ!

సుజాత వంటింట్లో సర్ది బెడ్ రూమ్‌లోకి వచ్చే-సరికి రాజారావు నిద్ర కుపక్రమించబోతున్నాడు

"అప్పుడే నిద్రపోతున్నారా! మీతో ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను !" అంది సుజాత

రాజారావు కళ్ళు తెరిచి

"ఏమిటదీ సుజా," అనడిగాడు

"మన పిల్లల విషయమండీ వీళ్ళని ఎంత కాలం ప్రక్కింట్లో వదులుతామండీ ఈ మధ్య ఆవిడ విసుక్కుంటోంది కూడా "

మంచి పని పిల్లని చూడు.' అన్నాడు 'ఆ అనుభవం కూడా అయిందిగా పిల్లల కోసం వుంచిన పాలు బిస్కెట్లు అదే ఖాళీ చేసేది పిల్లలు మట్టి తింటున్నా చూస్తూ వూరుకునేది ఆ పని పిల్ల వున్నన్నాళ్ళూ పిల్లల కేవేవో రోగాలు వస్తూనే వున్నాయి మనకి రెట్టింపు ఖర్చయ్యింది జ్ఞాపకం లేదూ '

'అయితే ఏం చేద్దా మంటావ్," సాలోచనగా అడిగాడు

'ఇది మన ఒక్కరి సమస్యే కాదు వుద్యోగాలు చేసే భార్యా భర్తలందరి సమస్య! కొన్ని వూళ్ళల్లో పిల్లల్ని చూసేందుకు శిశుకేంద్రాలుంటాయి కానీ ఈ వూళ్ళో అటువంటివేమీ లేవు" విసుక్కుంది సుజాత

సుజాతకు ప్రైవేటు కంపెనీలో వుద్యోగం రాజారావు బ్యాంకులో పని చేస్తున్నాడు ఈ కరువు కాలంలో భార్యా భర్తలిద్దరూ వుద్యోగాలు చేస్తేనేగాని సంసా-రాలు సజావుగా సాగవు వాళ్ళకి ఇద్దరు పిల్లలు అమ్మాయికి మూడేళ్ళు పిల్లాడికి ఏడాది సుజాత రాజారావు ఇద్దరూ వుద్యోగాలకు వెడితే ఇంట్లో వాళ్ళని చూసేవాళ్ళు లేరు పిల్లలు కొంచెం పెద్ద-వాళ్ళయ్యే వరకూ ఇబ్బంది

"ఆఫీసులో పని చేస్తున్నా మనసంతా ఇంటి పైనే వుంటుంది పిల్లలు ఏం చేస్తున్నారో? ఎలా వున్నారో అనే బెంగ' బాధగా అంది

ఈ సమస్య నెలా పరిష్కరించాలో రాజారావు కేమాత్రం అర్థం కాలేదు

నేనొక మాట చెప్పనా

సుజాత మళ్ళీ అంది

'కొంపదీసి వుద్యోగం మానేస్తానంటుందా రాజారావు భయపడ్డాడు ఆమెకి వచ్చే జీతం మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు ఈ మధ్యనే స్కూటర్‌కి ఆర్డరు ఇచ్చాడు రెండు నెలల్లో వస్తుంది సుజాత జీతం నెల నెలా ఆ స్కూటర్‌కి చెల్లించాలి ఇంకా స్థలం కొనాలి, ఇల్లు కట్టాలి సుజాత వుద్యోగం మానకూడదు.

"ఏమిటో చెప్పు సుజా" అన్నాడు ఏం వినాల్సి వస్తుందోననే బెరుకుతో

"అత్తయ్యగారిని పిలిపించండి.' అంది

అది విని రాజారావు ఆశ్చర్యపోయాడు!

"సుజా నిజంగానే అంటున్నావా?"

"అవునండి అంతకంటె మార్గంలేదు పిల్లల్ని చూస్తారు ఇంట్లో నాకు పనికి సహాయంగా వుంటారు ఒక్కదాన్ని ఆఫీసుపని ఇంటి పని చేసు-కోవాలంటే చాలా కష్టంగా వుంటోంది అంది

రాజారావు మాట్లాడలేదు

"మీరింకేమీ ఆలోచించకండి మనిద్దరం వెళ్ళి ఆవిడని తీసుకొద్దాం! మనకి అంతకంటె మార్గం-లేదు అని మంచం మీద పడుకుని కళ్ళు మూసు-కుంది

*　　　　*　　　　*

కానీ రాజారావుకు నిద్ర రాలేదు

సుజాత అన్న మాటతో అతడికి చాలా రోజుల తర్వాత తల్లి గుర్తుకు వచ్చింది

అరవై ఏళ్ళ వయసులో ఎండిపోయిన శరీరంతో ఆ పల్లెటూళ్ళో ఒక ప్రక్కకు ఒరిగి పోయిన ఇంట్లో-చిరిగిపోయిన చాప మీద పడుకుని నా కొడుకు ఇక నా దగ్గరకు రాడేమో' అనుకుంటూ వుంటుందేమో!

రోజూ ఉదయపు వేళ గుమ్మంలో నిలబడి "బాబూ, పోస్టుమేనూ మావాడు నాకేవన్నా వుత్తరం వ్రాశాడా?' అని అడుగుతూ వుంటుందేమో?

రాజారావు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఇన్నాళ్ళూ ఎప్పుడైనా తల్లి గుర్తుకు రాబోయినా బలవంతాన మనస్సు మరల్చుకునేవాడు

ఈనాడు సుజాత మాటతో ఆవిడ గురించిన ఆలోచనలలో రాజారావు వుక్కిరి బిక్కిరవసాగాడు

రాజారావుకు పెళ్ళయిన కొత్తలో రాజారావు భార్యతో కలిసి పట్నం వస్తోంటే తల్లి తనని కూడా కొడుకు రమ్మంటాడేమోనని ఎదురు చూసింది రాజారావు ఆ మాటేమీ ఎత్తక పోవడంతో నిరాశ-పడింది ఆ తర్వాత సంక్రాంతి పండక్కి వచ్చి-నప్పుడు ఆవిడ తనంతట తానే అడిగింది కొడుకుని

బాబూ! రాజా ఇక్కడ ఒక్కదాన్ని వుండలేక పోతున్నానురా నేనూ నీతో వచ్చేస్తాను మీకు నేనేమీ అడ్డుగా వుండను మీరు పెట్టింది తింటూ-ఒక మూల పడి వుంటాను నన్నూ తీసుకెళ్ళు నాయనా,' దీనంగా అడిగింది

రాజారావు మనస్సు కరిగి పోయింది

"అలాగే అమ్మా అనబోయాడు

ఈ సంభాషణంతా లోపలనుండి వింటున్న సుజాత భర్తని పిలిచింది

రాజారావు లోపలికి వెళ్ళాడు

సుజాత కోపంతో ఎగిరిపడింది

'మనం కొత్త దంపతులం మనిద్దరం హాయిగా వుండకుండా మన మధ్య ఈ ముసలావిడ దేనికండీ ఇక్కడ ఇల్లు వుందిగా! ఆవిడని ఇక్కడే వుండ-మనండి అంతగా కావాలంటే నెలకి ఏదో కొంత డబ్బు పంపించవచ్చు అందరినీ కూర్చోబెట్టి నేను చెయ్యలేను " అంది తీవ్రంగా!

సుజాత మాటలు సబబుగానే తోచాయి రాజా-రావుకి

"ఈసారి వచ్చినప్పుడు తీసుకెడతానమ్మా!" అని తల్లితో నమ్మకంగా చెప్పి వెళ్ళిపోయాడు!

అంతే మళ్ళీ ఎప్పుడూ తల్లి దగ్గరకు వెళ్ళ-లేదు వెడితే ఆవిడ వస్తానని వెంట పడుతుందేమో-నని భయం తనకి వీలయినప్పుడు డబ్బు పంపించి– అంతటితో బాధ్యత తీరిందనుకున్నాడు

మళ్ళీ ఇన్నాళ్ళకి అంటే దాదాపు అయిదేళ్ళ తర్వాత తల్లిని తీసుకురావడానికి వెడుతున్నాడు అది కూడా ఆమెపై అభిమానంతో కాదు తన స్వార్థం కోసం తల్లి ఏమంటుందో?

"ఏమిటండీ! ఇంకా పడుకోకుండా అలా కూర్చు-న్నారే,' సుజాత ప్రక్కకు వత్తిగిల్లుతూ అడిగింది

"ఏం లేదు?

"ఇంకా ఆ విషయమే ఆలోచిస్తున్నారా" అంది

"అవును సుజా అమ్మ వస్తుందంటావా?" అను-మానంగా అన్నాడు

"మీకే అనుమానం అక్కర్లేదు ఆవిడ తప్పకుండా వస్తుంది మీరంటే చాలా ఇష్టం ఆవిడకి!"

ఆవలిస్తూ కళ్ళు మూసుకుంది "

రాజారావు మనస్సు చివుక్కుమంది నిజమే? అమ్మకి తనంటే ఇష్టం తను ఒక్కగా నొక్క కొడుకవడం వలన ఎంతో ప్రేమతో పెంచింది తండ్రి చిన్నప్పుడే చనిపోయినా ధైర్యంగా నిలబడి తనకు చదువు చెప్పించింది ఆవిడ పస్తులుండి తన కడుపు నింపేది రాత్రనక– పగలనక తనకోసం కష్టపడి–'ఆవిడ ఆరోగ్యం చెడగొట్టుకుంది

అటువంటి తల్లిని ఆనాడు నిర్లక్ష్యం చేశాడు ఆవిడ బరువు బాధ్యతలు వహించాల్సింది పోయి ఆవిడని మరింత మానసిక వ్యధకి గురి చేశాడు ఆవిడని నెత్తి మీద పెట్టుకుని పూజించక మట్టి-పాలు చేశాడు కళ్లతో వేడుకున్నా కాలదన్నాడు ఛీ! తను కొడుకుకాదు దుర్మార్గుడు రాక్షసుడు అను-కున్నాడు రాజారావు!

అతడిలో పశ్చాత్తాపం కల్గసాగింది

తన తల్లిని తీసుకొచ్చి– ఆవిడకే కష్టమూ కలగ-కుండా చూస్తాడు తను ఇన్ని రోజులు తను చేసిన అన్యాయానికి ప్రాయచిత్తంగా ఆమెను ప్రాణం-కంటె ఎక్కువగా అభిమానిస్తాడు

అతడిలో ఆవేశం ఆనందం కలగసాగాయి తను వెంటనే వూరు వెళ్లాలి వీలైతే రేపే

తన పిలుపు కోసమే ఎదురుచూస్తున్న తల్లి తను పిలవగానే వచ్చేస్తుంది పాపం ఇన్నాళ్ల నిరీక్షణలో ఆవిడ ఎంత అలిసి పోయిందో? మానసికంగా ఎంత క్రుంగి పోయిందో?"

*   *   *

సుజాత చెప్పిందంతా విని వర్ధనమ్మ చిన్నగా నిట్టూర్చింది

"అత్తయ్యగారూ! ఇప్పుడు మా కుటుంబానికి మీరు ఎంతో అవసరం పిల్లల్ని పక్కింట్లో వుంచి ఆఫీసుకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా వుంది

అంటే పిల్లల కోసం నేను రావాలన్నమాట ' అంది ఆవిడ

సుజాత కంగారు పడింది

ఆ రాత్రి ఆ నిశ్శబ్ద వాతావరణంలో ఒంటరిగా కూర్చుని తల్లి దగ్గరకు వెంటనే వెళ్లి పోవాలని ఆరాట పడసాగాడు రాజారావు

"అబ్బెబ్బె అది కాదండి మీరు లేని లోటు ఇన్నాళ్ళకు తెలిసొచ్చింది ఆ వయసు వేడిలో పెద్ద తప్పు చేశాం మీరు మమ్మల్ని క్షమించాలి" అంది సుజాత వేడికోలుగా!

కోడలు మాటలకు మనసులో నవ్వుకుంది ఆవిడ రాజారావు కల్పించుకున్నాడు

"అమ్మా ఇంకా ఎన్నాళ్ళిలా ఒంటరిగా వుంటావ్! నువ్వు పెద్దదాని వవుతున్నావ్ నిన్ను దగ్గర వుంచుకుని జాగ్రత్తగా చూడటం నా బాధ్యత. అందుకే నిన్ను మాతో తీసుకెళ్ళడానికి వచ్చాం

కొడుకు మాటలు ఆమెకు బాధ కలిగించాయి

తను ఆ రోజు కొడుకుని తీసుకెళ్ళమని ఎంత బ్రతిమిలాడింది ఏడ్చింది కానీ నిర్లక్ష్యంగా వెళ్ళిపోయాడు ఈనాడు తనతో అవసరం కాబట్టి ప్రేమ చూపిస్తున్నాడు. 'బాధ్యత' అంటూ పెద్ద మాటలు వాడుతున్నాడు అంతానటన "మోసం వంచన

ఈ లోకంలో అన్ని బంధాం కంటి తల్లీ బిడ్డల బంధం గొప్పదంటారు కానీ ఈ రోజుల్లో అది కూడా. స్వార్ధ పూరితమై పోయింది ఈ లోకంలో ఏదీ నిజం కాదు. ఏదీ శాశ్వతం కాదు

"అత్తయ్యగారూ! మనం రేపే బయలుదేరాలి నాకు సెలవు ఎక్కువలేదు"

వేళ్ళుపాటు

నగ్నంగా కదలాడినా
నీతుల్ని పలికినా
మనుష్య సృష్టి
అభ్యున్నతి వైపు!
నగ్నంగా చరిస్తున్నా...
నీతుల్ని వల్లిస్తున్నా...
మన సృష్టి
అధోగతి వైపు!

— కె. అశోకుబాబు

— కె. అశోకుబాబు

అందరూ ఆలోచించండి!

"సుజాతా ఇంటి పని ఆఫీసుపని చేసుకోలేకపోతే నువ్వు వుద్యోగం మానెయ్యకూడదూ. వాడి కొచ్చేదీ నీ సంపాదనకి చాలు కదా అయినా డబ్బుకు మితం ఎక్కడ?" అంది ఆవిడ.

రాజారావు భయపడి పోయాడు

"అబ్బే సుజాత వుద్యోగం మానేస్తే చాలా కష్టం అమ్మా ధరలు మండిపోతున్నాయి ఇద్దరి సంపాదనా లేక పోతే ఎలా అమ్మా నీకు ఎక్కువేపనేం వుండదమ్మా సుజాత వుందిగా నువ్వు ఇంట్లో వుంటే చాలు అదే మాకు తృప్తి!" అన్నాడు!

కొడుకు మాటలు ఆనందానికి బదులు దుఃఖం కలిగించాయి వర్ధనమ్మకు!

'బాబూ ఇన్నాళ్ళూ నువ్వు నన్ను రమ్మనక పోయినా బాధపడలేదు ఎవరి సంసారం వాళ్ళ కుండటం మంచిదే కదా అని సరిపెట్టుకున్నాను ఇన్నాళ్ళూ

నువ్వు కొన్ని వేల మైళ్ళ దూరంలో వున్నా నా ప్రక్కనే వున్నట్టుండేది కానీ ఈ రోజు నాదగ్గరకు వచ్చి నీ స్వార్ధం కోసం నన్ను పిలిచి– మన మధ్య వున్న బంధాన్ని పుటుక్కున తెంచేశావు మనిద్దరం దగ్గరగా వున్నా మన మధ్య కొన్ని వేల మైళ్ళ దూరం ఏర్పడేట్టు చేశావు! నువ్వు రాకుండా వున్నా బాగుండేదిరా' అనుకున్న దావిడ మనసులో బాధగా!

"అమ్మా ఇక్కడేవన్నా బాకీలుంటే తీర్చేద్దాం సుజాత ఈ సామాన్లన్నీ సర్దేస్తుందిలే' అన్నాడు రాజారావు

'నాయనా నేను నీతో రాలేనురా" అంది ఆవిడ మెల్లగా!

జ్యోతి
డబల్ రిఫైండ్ వేరుశనగ నూనె

ఘుమ ఘుమలాడే కమ్మని వంటలకు చక్కటి రుచి కొరకు వంట నూనె



స్వచ్ఛమైన పరిశుద్ధమైన జ్యోతి డబల్ రిఫైండ్ వేరుశనగనూనె. మీ వంటఇంటిని విడిచివెళ్ళని శాశ్వత అతిథి మంచి వంటలు ఉన్నంతకాలం మకాం వేస్తుంది జ్యోతి 15 5 కేజీలలోనే కాక, మీరు కోరుకున్న సైజులలో 4 కేజీలు, 2 కేజీ లలో కూడా లభిస్తుంది

JYOTI
DOUBLE REFINED
GROUNDNUT OIL

పసందైన వంటలకు చక్కటి నూనె

తయారు చేయువారు ఆంధ్ర ఆయిల్ రిఫైనరీ. ప్రొ కాంతిబదర్స్, కర్నూలు-518 001.

నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి. చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్కలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేక పోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు.

"క్యాంపులు": ప్రతి ఆదివారం **'భీమవరం'** షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు. ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో **'రాజమండ్రి'** హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్,
పార్కురోడ్, గుడివాడ - 521301
ఫోన్స్ : 522 & 540

సుజాత- రాజారావు నిశ్చేష్టు లయ్యారు!

అమ్మా'

'అవును రాజా చిన్నప్పుడు నిన్నెంత గారాబంగా పెంచానో? నీ చదువుకు ఎంత కష్ట పడ్డానో నీకు తెలుసా! నీకు పెళ్ళయ్యాక నీ నీడలో నిశ్చింతగా కాలం వెళ్ల దీద్దామనుకున్నాను కానీ నువ్వు నన్ను రమ్మన్లేదు నేను వస్తానని బ్రతిమిలాడినా తిరస్కరించావు నన్ను ఒంటరిదాన్ని చేసి నీ దారి నువ్వు చూసుకున్నావు ఈ వయసులో తల్లి ఒంటరిగా ఎలా వుండ గలదో నని ఆలోచించావా? ఈనాడు మీ అవసరం కాబట్టి నేను గుర్తొచ్చాను ఇన్నాళ్ళూ తిన్నానో, చచ్చానో కూడా పట్టించుకోలేదు ఇక్కడికివస్తే నీ వెంట పడతానని రావడం మాను-కున్నావు, రాజా కన్న కొడుకులు కూడా స్వార్ధ పరులైతే ఇక మాలాటి తల్లుల గతేమిటి బాబూ' అంది ఆవేదనగా!

ఇద్దరూ తలొంచుకున్నారు

రాజా! ఈ వూరు ఇప్పుడు ఇదివరకటి పల్లె-టూరుకాదు బస్తీగా మారింది నువ్వు గమనించే వుంటావు ఇక్కడ ఎన్నో ఆఫీసులు వెలిశాయి వుద్యోగాలు చేసే ఆడా మగా ఎక్కువయ్యారు మీలాగా పిల్లల సమస్యతో బాధపడేవాళ్ళు ఈనాడీ వూరిలో చాలామంది వున్నారు నేను, ఒంటరిగా వున్నానని తెలిసి ఈ చుట్టు ప్రక్కల ఉద్యోగస్తులైన ఆఢవాళ్ల పిల్లల్ని చూడమని నన్ను కోరారు నేనూ ఒంటరితనంతో బాధపడుతున్నా కదా! అందుకే వెంటనే అంగీకరించాను ఈ వీధి చివర ఒక ఇల్లు తీసుకున్నాను వాళ్ల పిల్లల్ని పొద్దున వదిలి సాయంత్రం తీసుక పోతారు నేను ప్రొద్దున నుండి సాయంత్రం వరకు అక్కడే వుండి వస్తాను నాకు సాయంగా ఒక పని పిల్ల కూడా వుంది బాబూ! రాజా! ఒకనాడు నీ పిల్లలతో ఆడుకోవాలని ఆశపడ్డాను! కానీ ఈరోజు నాకెందరో మనవలు మనవరాళ్ళు వున్నారు నాకిప్పుడెవరి దయాధర్మం అక్కర్లేదురా అబ్బాయ్! ఆ పిల్లల మధ్య జీవిస్తాను! వారి మధ్య కన్ను మూస్తాను " అంది ఆవిడ

సుజాత, రాజారావు ఆశ్చర్యంతో వినసాగారు! తమ ఎదురుగా వుంది ఒక సామాన్య వ్యక్తి కాదు ఒక మహాద్భుత శక్తిలా కనబడింది

రాజా! ఈనాడు నీ పిల్లలు చిన్న వాళ్ళు! వాళ్లకు నా అవసరం వుంది కాబట్టి నన్ను ప్రేమతో రమ్మంటున్నారు వాళ్ళు పెద్దవాళ్లయ్యాక నా అవసరం ఉండదు! కాబట్టి మళ్ళీ నన్ను, మీరు గెంటెయ్యవచ్చు! అప్పుడు నా పరిస్థితి ఏమిటి? నేనెక్కడికెళ్లగలను? నన్నెవరాదరిస్తారు?

'అబ్బే అలా జరగదండి ఏదో చెప్పబోయా-రిద్దరూ! ఆవిడ అడ్డు పడింది

'ఒకప్పుడు మీరంటే పిచ్చి అభిమానం వుండేది!

మిమ్మల్ని వదిలి వుండలేక మీ వెంట వస్తానని చిన్న పిల్లలా ఏడ్చాను! నన్ను కాలితో తన్నేసి వెళ్లి-పోయారు ఆ రోజు నేనెంత బాధపడ్డానో ఆ దేవుడికే తెలియాలి ఆ తర్వాత ఏ క్షణాన్నయినా నువ్వొస్తా-వేమోననే పిచ్చి భ్రమతో గడిపాను! నాయనా! నీకోసం ఏడ్చి ఏడ్చి ఈ కళ్ళల్లో నీళ్ళు ఇంకిపోయిందిరా! నీ గురించిన ఆవేదనతో ఈ మనస్సు చచ్చిపోయింది ఈ జీవచ్ఛవం ఇప్పుడు నీకేం వుపయోగపడుతుంది బాబూ ఒకసాడు నాకు నువ్వొక్కడివే కొడుకువి ఈనాడు నాకెంత మంది కొడుకులు కోడళ్ళు వున్నారు! వీరి మధ్య హాయిగా వున్నాను

ఆవిడ చాప మీద నుండి మెల్లగా లేచి నిలబడింది!

నాయనా! ఇంక ఎక్కువ ప్రేమ నటించకండిరా! ఈ ముసలి తల్లి భరించలేదు! అమ్మా సుజాతా! నాలాటి అత్తలు మీ వూళ్లో కూడా వుంటారు! వాళ్లతో మీ అవసరం తీర్చుకోండి " అని లోపలకు వెళ్ళి-పోయిందావిడ! □